## క్లుప్తంగా

### హోరాహోరీగా వాలీబాల్ పోటీలు



ట్రోఫీ అందజేస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

నంగునూరు(సిద్దిపేట): లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందుర్తిలో నిర్వహించిన డివిజన్ స్థాయి వాలీబాల్ పోటీలో పాలమాకుల జట్టు విజయం సాధించి ట్రోఫీ కైవసం చేసుకుంది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో పాలమాకుల టీహెచ్‌ఆర్ జట్టు ఇందుర్తి టీమ్‌పై గెలుపొందింది. పోటీలో గెలుపొందిన జట్లకు హుస్నాబాద్ ఎమ్మెల్యే వడితెల సతీశ్‌కుమార్ ట్రోఫీ, మెమొంటోలు అందజేశారు.

### నర్సరీ పరిశీలన



మొక్కలను పరిశీలిస్తున్న ఏపీడీ ఓబులేషు

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిళ్లాపూర్ నర్సరీని గురువారం ఏపీడీ ఓబులేషు పరిశీలించారు. వేసవికాలం దృష్ట్యా మొక్కల సంరక్షణకు రోజు రెండుసార్లు నీళ్ల పట్టాలని సూచించారు. ప్రతి మొక్కను కాపాడాలని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నాడి సత్యనారాయణరెడ్డి, కార్యదర్శి రాజేంద్రప్రసాద్, వనసేవక్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### బీజేపీ నీచ రాజకీయాలు సరికాదు



బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దుబ్బాకటౌన్: తన స్వార్థ రాజకీయాల కోసం బండి సంజయ్ పదో తరగతి పరీక్ష పేపర్ లీక్ కుట్రకు పాల్పడడం దారుణమని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లిలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడడం దుర్మార్గమైన చర్య అన్నారు. బీజేపీ నీచ రాజకీయాలకు పాల్పడడం సిగ్గు చేటన్నారు. బీజేపీ నాటకాలు, కుట్రలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణబాలకిషన్‌గౌడ్, కౌన్సిలర్లు ఇల్లందుల శ్రీనివాస్, ఆస యాదగిరి, బీఆర్‌ఎస్ నాయకులు వెంకటస్వామిగౌడ్, జానీ ఉన్నారు.

### ఘనంగా ఆలయ సప్తమ వార్షికోత్సవం



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

హుస్నాబాద్: పట్టణంలోని భవానీ మరకత లింగేశ్వరస్వామి ఆలయ సప్తమ వార్షికోత్సవ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి హోమం, నవగ్రహ పూజలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అనిత, ఆలయ కమిటీ చైర్మన్ అయిలేని శ్రీనివాస్‌రెడ్డి, మర్యాల రాజిరెడ్డి, తదితరులు ఉన్నారు.

### వైభవంగా వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లో వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ఉత్సవాలను ప్రారంభించగా ఉదయం నుంచే భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉన్న హనుమాన్ విగ్రహానికి చందనం పూసి పుష్పార్చన కార్యక్రమం నిర్వహించారు. అలాగే శ్రీ గురుపూజ, ఆంజనేయస్వామి వారికి గణపతి పూజ పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశన ఋత్విగ్వరణం, రక్షాబంధనం స్థాపిత దేవతా మూలమంత్ర తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా తీర్థప్రసాద వితరణ, భజన కార్యక్రమాలు చేపట్టారు.

### డీలర్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

హుస్నాబాద్: హుస్నాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం రేషన్ షాపు డీలర్ల ఎంపికకు ఇన్‌చార్జ్ ఆర్డీఓ అనంతరెడ్డి సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ, బెజ్జంకి మండలాల్లో ఖాళీగా ఉన్న 17 షాపుల డీలర్ల ఎంపికకు గతంలో పరీక్షలు నిర్వహించారు. ఒక్కో షాపునకు ఐదుగురు చొప్పున ఇంటర్వ్యూలకు పిలువగా, 72 మంది అభ్యర్థులు హాజరయ్యారు. కార్యక్రమంలో పీడీ గోపాల్‌రావు, డీఏఓ బిక్షపతి, తహసీల్దార్ సుల్తానాబేగం పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయాల్లో సందడి

జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతిని గురువారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. హనుమాన్ నామస్మరణతో ప్రత్యేక పూజలు చేశారు. గీతా పారాయణం, వాసవి పారాయణం, గణపతి పూజ, నవగ్రహ పూజ నిర్వహించారు. ఆంజనేయ స్వామికి అభిషేకం, సహస్రనామార్చన, హోమం, పూర్ణాహుతి నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం హనుమాన్ శోభాయాత్రతో వీధులన్నీ సందడిగా మారాయి. కాషాయ రంగు దుస్తులు ధరించిన యువకులు నృత్యాలు చేస్తూ, సంతోషంగా ర్యాలీలో పాల్గొన్నారు.



గజ్వేల్ పట్టణంలో వీర హనుమాన్ శోభాయాత్ర



హుస్నాబాద్: ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



దౌల్తాబాద్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు



కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లిలోని రామాలయం నుంచి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర

## 'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

వర్గల్(గజ్వేల్): కంటి వెలుగు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం వర్గల్ మండలం మజీద్‌పల్లిలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ లతారమేశ్‌గౌడ్, జెడ్పీటీసీ బాలు యాదవ్, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ లతశివరాములు, యాదగిరిగౌడ్, నాగరాజు, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



మజీద్‌పల్లి శిబిరంలో అద్దాలు అందజేస్తున్న ప్రతాప్‌రెడ్డి

దుబ్బాక: కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని దుంపలపల్లి 5వ వార్డులో వైస్ చైర్‌పర్సన్ అధికం సుగుణబాలకిషన్‌గౌడ్, కమిషనర్ గణేశ్‌రెడ్డితో కలిసి కంటివెలుగు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశవర్కర్లు, తదితరులున్నారు.

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 18వ వార్డులో కంటి వెలుగు కేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, స్థానిక కౌన్సిలర్ అడ్డగట్ల కావేరి, తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చుదాం

చిన్నకోడూరు(సిద్దిపేట): ప్రజల సహకారంతో ప్లాస్టిక్ రహిత స్వచ్ఛమైన గ్రామంగా మార్చుకుందామని మెట్‌పల్లి సర్పంచ్ విజయలక్ష్మివినయ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం మండల పరిధిలోని మెట్‌పల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభించారు. అనంతరం అలాగే కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇళ్లలో, ఫంక్షన్‌లలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలన్నారు. తడి, పొడి చెత్త వేరుచేసి ఇంటి ముందుకు వచ్చే చెత్తబండికి అందించాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను కాపాడాలన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వైద్యం చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీఓ సోమిరెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

గజ్వేల్‌రూరల్: ప్రజలు ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని గజ్వేల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య పేర్కొన్నారు. మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని గురువారం పట్టణంలోని కోర్టు ఆవరణలో అదనపు సివిల్‌జడ్జి ప్రియాంకతో కలిసి కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరికృష్ణ, బాలల సంక్షేమ సమితి సభ్యుడు దేశబోయిన నర్సింలు, న్యాయవాదులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



పరీక్షలు చేయించుకుంటున్న జడ్జి

## దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక: దుబ్బాక సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముత్యంపేట గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం ముదిరాజ్, రజక సంఘం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సూరంపల్లి గ్రామంలో మున్నూరుకాపు సంఘం, ముదిరాజ్ సంఘ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉప ఎన్నికలో దొంగ హామీలిచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన నాయకులు దుబ్బాకకు చేసిందేమి లేదని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దుబ్బాక అభివృద్ధి కేవలం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

### అకాల వర్షంతో రైతు అతలాకుతలం



ధర్మారంలో వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

మద్దూరు(హుస్నాబాద్): మండలంలో బుధవారం కురిసిన వడగళ్ల వర్షంతో మండల కేంద్రంలో 63 ఎకరాల్లో వరి, ధర్మారం గ్రామంలో 43 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు చేర్యాల ఏడీఏ రాధిక తెలిపారు. గురువారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో వ్యవసాధికారులు పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేశారు. కార్యక్రమంలో ధర్మారం సర్పంచ్ ఊట్ల రవీందర్ రెడ్డి, ఏవో రామకృష్ణ, ఏఈవో రాకేష్, అగ్రోస్ రైతు సేవా సమితి నిర్వాహకులు మనోహర్ పాల్గొన్నారు.

## రైతులకు అండగా సీఎం కేసీఆర్



రైతులకు స్ప్రింక్లర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి

బెజ్జంకి(సిద్దిపేట): రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఉద్యానవన శాఖ నుంచి సబ్సిడీపై మంజూరైన స్ప్రింక్లర్లను మండలంలోని కల్లెపెల్లిలో లబ్ధిదారులకు గురువారం అందజేశారు. స్ప్రింక్లర్ల ద్వారా విద్యుత్ ఆదా అవుతుందని, నీటి వృథా తగ్గుతుందన్నారు. తక్కువ నీటితో పంటలు సాగు చేసుకొని అధిక ప్రయోజనం పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కవిత, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, సర్పంచ్ లక్ష్మి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, తిరుపతిరెడ్డి, శంకర్, శేఖర్‌బాబు, శ్రీనివాస్, కొండల్‌రెడ్డి, మోహన్, ప్రభాకర్, సుదర్శన్, దేవరాజు పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): తుంపర సేద్యం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయొచ్చని హార్టికల్చర్ డివిజన్ అధికారి రమేశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కిష్టాపూర్‌లో 45 మంది రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కవిత, రైతులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు పట్టాల పంపిణీ



భూ నిర్వాసితులకు పట్టా సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

గజ్వేల్‌రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నివాసముంటున్న మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన లక్ష్మాపూర్ గ్రామ భూ నిర్వాసితులకు గురువారం సర్పంచ్ కొలిచెల్మె స్వామి పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఐవోసీ (ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్)లో జరిగిన కార్యక్రమంలో ఆయన సుమారు 160 మంది బాధితులకు ఇంటి పట్టాలను, 191 మందికి ఇంటి స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. మరో 32 మంది లబ్ధిదారులకు ఇంకా పట్టాలను పంపిణీ చేయాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో లక్ష్మాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని పిడిచెడ్ గ్రామంలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు జెడ్పీటీసీ మల్లేశం, సర్పంచ్ శిల్పఅశోక్, ఎంపీటీసీ రాజేశ్వరి, మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డిల ఆధ్వర్యంలో ఇళ్ల పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, ప్రభాకర్, రమేశ్, రాములు, శేఖర్ పాల్గొన్నారు.



## పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణంలోని 1వ వార్డులో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.20లక్షల వ్యయంతో చేపట్టనున్న మురికి కాల్వల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోజు రోజుకు పట్టణం అభివృద్ధి చెందుతూ విస్తరిస్తుందన్నారు. దశల వారీగా మౌలిక వసతులను కల్పించి అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చైర్‌పర్సన్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ ఆయిలేని అనిత, కౌన్సిలర్ కొంకట నళినిదేవి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, అయూబ్, ఏఈ సాయిప్రణీత్, మాజీ సర్పంచ్ కొంకట రవి తదితరులు ఉన్నారు.



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

### మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొండపాక(గజ్వేల్): మండంలోని మర్పడ్గలో గల విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో గురువారం చైత్ర పౌర్ణమిని పురస్కరించుకొని అత్యంత వైభవంగా నవావరణ హవనం నిర్వహించారు. క్షేత్రం నిర్వాహకుడు చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజతో ప్రారంభమై స్వస్తిహవచనం, నవగ్రహ దిక్పాలక స్థాపన రుద్రాక్షల స్థాపన, స్థాపితా దేవతాపూజ, సంతాన మల్లికార్జునస్వామికి మహాన్యాస పూర్వక సంతాన పాశుపథం, విశేష పంచామృత ఫలరస అభిషేకాన్ని నిర్వహించారు. సుహాసినులు సామూహిక లలితా సహస్రనామ పారాయణం చేశారు. కార్యక్రమంలో మోహన్‌కృష్ణశర్మ, వేదవ్యాస్, లక్ష్మణ్‌రావు, కమిటీసభ్యులు నర్సింహ్మారెడ్డి, చీకోటి మల్లికార్జున్, శ్రీశైలం, మల్లేశం, అశోక్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

### 'పరీక్షల నిర్వహణపై నియంత్రణ కరువు'



సిద్దిపేటజోన్: పరీక్షల నిర్వహణపై అధికారుల నియంత్రణ కరువైందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గోపికృష్ణ అన్నారు. గురువారం ముస్తాబాద్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షల పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డిని అరెస్ట్ చేయడం దారుణమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే లీకేజీలు అవుతున్నాయని విమర్శించారు. కార్యక్రమంలో వహబ్, అజ్మత్, సాయి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

దుబ్బాకటౌన్: జాతీయవాదం, సుపరిపాలన, పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా బీజేపీ ఏర్పడిందని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు అంబటి బాలేష్‌గౌడ్ అన్నారు. గురువారం దుబ్బాక పట్టణంలోని బస్టాండ్ వద్ద బీజేపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో సీఎం కేసీఆర్ నియంతృత్వ పాలన కొనసాగిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌కు బుద్ధిచెప్పి రానున్న ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాష్‌రెడ్డి, భాస్కర్, ప్రవీణ్, రాజశేఖర్, రమేశ్, రవీందర్, రమేశ్‌రెడ్డి, నవ్య, నేహాల్ ఉన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన వారిలో పట్టణ, మండల అధ్యక్షులు మధుసూదన్, పంజాల అశోక్‌గౌడ్, రాంరెడ్డి, నియోజకవర్గ కో-కన్వీనర్ బండారు మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని లద్నూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి సోగాల మనోజ్‌కుమార్, నియోజకవర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు బెజడి బీరప్ప, నాయకులు రవీందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రశాంత్, చందు, సతీష్, అజయ్, సాయి, భాను, రాజు పాల్గొన్నారు.

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు ఆధ్వర్యంలో గురువారం పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, నాయకులు శ్రీనివాస్, స్వామి, భూపాల్, సదానందరెడ్డి, కుమార్, సంజీవ్, రాజు, కర్ణాకర్, రాములు, రమేష్, లింగం, గోపి, ఎల్లయ్య, మహేష్, ఎల్లయ్య, బాలకిషన్, వెంకటేశం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): మండల కేంద్రంతో పాటు గుడికందుల, కాన్గల్, చందాపూర్, పెద్ద మాసాన్‌పల్లి గ్రామాల్లో బీజేపీ జండా ఆవిష్కరించిన వారిలో బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షుడు విభీషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు పరమేశ్, బాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, స్వామిరెడ్డి, కళ్యాన్‌దాస్, నవీన్‌రెడ్డి, ఆంజనేయులు, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్యామప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరాంచక్రవర్తి, నియోకవర్గ నాయకుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా కోశాధికారి దొడ్డి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి విద్యాసాగర్, అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల్‌రావు, మండల అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, కౌన్సిలర్లు వేణుయాదవ్, స్వర్ణలత, నాయకులు సతీష్, స్వరూప తదితరులు ఉన్నారు.



దుబ్బాకలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



హుస్నాబాద్‌లో..



గజ్వేల్‌లో..

## సంక్షిప్త వార్తలు

◆ సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

కొండపాక(గజ్వేల్): పేదలు కార్పొరేట్ వైద్యం పొందేందుకు సీఎంఆర్‌ఎఫ్ ఎంతో దోహదపడుతుందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్ పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండలంలోని తిప్పారంలో పోశవ్వకు మంజూరైన రూ, 1.50లక్షల చెక్కును మాజీ సర్పంచ్ ఆకుల భద్రప్పతో కలిసి గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కిరణ్‌కుమార్‌చారి, శ్రీనివాస్, ఎంపీటీసీ భూములుగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ కనకయ్య, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

◆ సుప్రీం కోర్టు న్యాయవాది మృతిపై సంతాపం

హుస్నాబాద్: సుప్రీంకోర్టు న్యాయవాది, మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కోమిరెడ్డి రాములు మృతిపై హుస్నాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుడు చిత్తారి రవీందర్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశాడు. రాములు న్యాయవాదిగా ఎంతో మంది పేదలకు సేవలు అందించారన్నారు. న్యాయవాది వృత్తిని కొనసాగిస్తూనే ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల సంక్షేమం కృషి చేశాడన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

◆ ఆ గ్రామాలను అక్కన్నపేటలోనే కొనసాగించాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని గౌరవెల్లి, జనగామ, గుబ్బడి గ్రామాలను అక్కన్నపేటలోనే కొనసాగించాలని, ఈ గ్రామాలను హుస్నాబాద్‌లో విలీనం చేయాలన్న ఆలోచనను మార్చుకోవాలని కోరుతూ సర్పంచ్ ముత్యాల సంజీవ్‌రెడ్డి నేతృత్వంలో అఖిల పక్షం నాయకులు ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాత్రి మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ కో-ఆర్డినేటర్ కందుల రాంరెడ్డి, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తొందూరు ఎల్లయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతాల మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

◆ చౌటపల్లిని హుస్నాబాద్‌లో కలపాలి

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లి గ్రామాన్ని హుస్నాబాద్‌లో విలీనం చేయాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన అధికారి ఎస్.కె అబ్దుల్ రెహమాన్‌కు మానవత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు చంచు పరంధాములు, జనగామ వేణుగోపాల్‌రావులు వందమంది సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.


◆ రణదీవేకి నివాళి

గజ్వేల్: సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు, కార్మిక ఉద్యమ నేత బీటీ రణదీవే వర్ధంతి సందర్భంగా గజ్వేల్‌లోని ఆ యూనియన్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి, నాయకులు కుత్బుద్దీన్, యాదగిరి, లింగం, శ్రీనివాస్, శ్రీనివాస్, రమేశ్, భోజు రమేశ్ పాల్గొన్నారు.

◆ చలివేంద్రం ప్రారంభం

గజ్వేల్‌రూరల్: భగవాన్ శ్రీసత్యసాయిబాబా చేసిన సేవలు మరువలేనివని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళి పేర్కొన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, జీపీపీ ఆర్టీసీ డిపో మేనేజర్ సురేఖ, సత్యసాయి సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ శ్రేణుల నిరసన



హుస్నాబాద్‌లో రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

హుస్నాబాద్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తిలు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ కక్షపూరితంగా వ్యవహరిస్తుందన్నారు. బండి సంజయ్‌పై తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపించడం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమేనని వ్యాఖ్యానించారు. అరెస్టును ఖండిస్తూ సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు శంకర్‌బాబు, కౌన్సిలర్లు శ్రీనివాస్, స్వర్ణలత, వేణుయాదవ్, మండల అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

దుబ్బాకటౌన్: ఎంపీ బండి సంజయ్‌ని కావాలనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుట్రలో భాగంగానే పథకం ప్రకారం అరెస్టు చేశారని బీజేపీ నాయకులు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లిలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బీజేపీ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు తొగుట రవిందర్, సుంకోజిప్రవీణ్, రమేశ్‌రెడ్డి, రమణారెడ్డి, సంతోష్ ఉన్నారు.